నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,30 డిసెంబర్ 2024 8 పేజీలు

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈసోమవారం నుండి మండల,డివిజనల్ ,మున్సిపల్ స్థాయిలోకూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థఅర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ ,మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈవిషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదామున్సిపల్ కార్యాలయాలలో సమర్పించు కోవచ్చునన్నారు. పజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల,డివిజనల్,మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీక రించినట్లు తెలిపారు.ప్రజలు ఈవిషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

### కోడిపందాలకు

# సిద్ధమవుతున్న భీమవరం

- సంక్రాంతి సంబరాలకు ధీటైన పోరాట కళ
- పందాలు వేస్తే కఠిన చర్యలని పోలీసులనడం షరా మామూలే !
- అవి జరగడమూ సాధారణమే !



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో కోడిపందాల నిర్వహణలో ప్రముఖంగా నిలుస్తుంది. ఈసాంప్రదాయం కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా ఇక్కడ కోడిపందాలు నిర్వహించడం ఆనవాయితీ గా కొనసాగుతోంది.

ఈ పందాలు చూసేందుకు,పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెంది విదేశాలలో ఉంటున్న తెలుగు వాళ్ళు కూడా భారీగా తరలివస్తున్నారు. సంక్రాంతి పండుగ సమయంలో భీమవరం పరిసర ప్రాంతాల్లో కోడిపందాలు నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. ఈ పందాలు సాధారణంగా మూడు రోజులపాటుజరుగుతాయి. పందెంకోళ్ల యజమానులు తమ కోళ్లకు ప్రత్యేక శిక్షణ, ఆహారం అందించి, బరిలోకి దింపుతారు. ఈపందాలు చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతారు. కోడిపందాల్లో పాల్గొనే కోళ్లకు ప్రత్యేక జాతులు ఉంటాయి. ఈ జాతులు సాధారణ కోళ్లకంటే శక్తివంతంగా, దృఢంగా ఉంటాయి. ప్రధానంగా"అసిల్" జాతికోళ్లు కోడి పందాల్లో ప్రముఖంగా

- తరువాయి 2లో..

### పేదలకు పూర్తి ఆరోగ్య భద్రత

# కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- మణిపాల్ హాస్పటల్ ,జివిఆర్ ట్రస్ట్ సేవలు హర్షదాయకం
- రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి





**చాట్రాయి,మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేయడం అభినంద నీయమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో విజయవాడ మణిపాల్ హాస్పటల్,జివిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. సందర్భంగా వైద్యశిబిరంలో ఏర్పాటుచేసిన సాధారణ వైద్య పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు, కంటి పరీక్ష, గుండె పరీక్ష, ఊపిరితిత్తుల,పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు.వైద్యులు నిర్వహించే వైద్య పరీక్షల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులను పేరు పేరున పలకరించి వారు ఆరోగ్య పరిస్థితులను ఆరా తీశారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ డబ్బులు లేక ఏఒక్క పేదవాడు మెరుగైన వైద్యానికిదూరంకాకూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలకు ఆరోగ్యభద్రత కల్పించ డమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలు కొన్ని కొన్ని రోగాలకు ఎన్టిఆర్ వైద్య సేవలో ఉన్నప్పటికి వాటిపై సరైనలేని కారణంగా హాస్పటల్లో వైద్యం చేసుకోవడంతో ఆర్థికంగా

- తరువాయి 2లో..

# 10న జిల్లాలో ఎస్సీ కుల గణనపై
# తుది జాబితా ప్రకటన



**భీమవరం,మేజర్‌స్యూస్:** జిల్లాలో ఎస్సీ కుల గణనపై జనవరి 10న తుది జాబితా ప్రకటించడం జరుగు తోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు ఎస్సి జనాభా, వారివివరాలు. పేరు, ఆధార్ నంబరు, పుట్టినతేదీ,వయసు,ఉపకులం,మరుగుదొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత, వృత్తి, వ్యవసాయం, ఇతర వివరాలపై సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు.జిల్లాలోనిఅన్ని మండలా లు, మున్సిపాలిటిలలోని గ్రామ,వార్డు సచివాలయ ములలో నోటీసు బోర్డు నందు షెడ్యూల్ కులాల వారి జాబితాను డిసెంబర్ 26వ తేదీన ప్రకటించడం జరిగిందన్నారు. తదుపరి మార్పులు, చేర్పులకు అభ్యంతరాలను డిసెంబర్ 31వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. షెడ్యూల్ కులంకు సంబందించిన వారు వారి వివరాలను సచివాలయా లలో పబ్లిష్ చేయబడిన జాబితాను పరిశీలించు కోవాలని తెలిపారు. అర్జీలు ఆధారంగా ఆన్లైన్ నందు మార్పులు, చేర్పులు,వివరాలు వెరిఫికేషన్ చేయుటకు జనవరి 6,2025 గడువుగా నిర్ణయించడం జరిగిందన్నారు. మార్పులు, చేర్పులు అనంతరం కులం వారిగా జాబితాలను గ్రామవార్డు సచివాలయాల్లో జనవరి 10వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. డేటాపై అభ్యంతరాలను వీఆర్వో స్వీకరిస్తారని, వీటిని మూడు దశల్లో తనిఖీ చేస్తారని తెలిపారు. పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను వీఆర్వో పరిశీలించి వివరాలను

- తరువాయి 2లో..

### నూతన సంవత్సర వేడుకల్లో

# అపశృతులు వద్దు

- తాగి వాహనాలు నడిపితే రూ.10వేల జరిమానా లేదా 6 నెలల జైలు
- యువత హద్దు మీరితే కఠిన చర్యలు : జిల్లా ఎస్‌పి శివ కిషోర్



**ఏలూరు,మేజర్‌స్యూస్:** నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, 31వ తేది రాత్రి సమయంలో ఈ క్రింది తెలిపిన నిబంధనలను పాటించి పోలీస్ వారికి సహకరించ వలసినదిగా జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ విజ్ఞప్తి చేశారు. వేడుకలు,సాంస్కృతికకార్యక్రమ నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు ,మ్యూజిక్, సిస్టంలు ఉపయోగించుట కొరకు తప్పనిసరిగా సంబధిత పోలీస్ అధికారి నుంచి ముందస్తు అనుమతి పొందలని. న్యూస్ పేపర్లు, మేగజైన్స్, హోర్డింగ్స్‌లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని ప్రకటనలు గాని వేడుకలకు సంభం దించి చేయరాదన్నారు. వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు,అశ్లీల సంజ్ఞలు ఆనుమతించ బడవు. సంబధిత అధికారులు అబ్కారి శాఖ వారి నుండి లైసెన్స్ లేఖ అనమతి లేనిదే లిక్కరు అమ్మట నిషిద్ధం. వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు సరియైన

- తరువాయి 2లో..

# దంత సంరక్షణ మనిషి ఆరోగ్యంలో చాలా ప్రధానం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** అశోకనగర్ నెస్ట్ అపార్టుమెంట్లలో దివంగత కొమ్మిని శౌరి పాల్ వర్ధంతి సందర్భంగా కొమ్మిని కుటుంబ సభ్యులు డేవిడ్ మార్తమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ్ కుమార్ ఎం.డి.ఎస్. దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వ్యాధి వచ్చిన తరువాత కాకుండా ఆరోగ్యంగా ఉన్నప్పుడే వైద్యుని సంప్రదించడం చాలా మంచిదని, ఇలాంటి శిబిరాల ద్వార దంత సంరక్షణ మీద అవగాహన కలుగుతుందని చెప్పారు. ముఖ్య అతిథిగా హాజరైన సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ వ్యవస్థాపక కరస్పాండెంట్ డాక్టర్ ఫాదర్ బాల మాట్లాడుతూ శౌరి పాల్ ఒక మంచి వకీలుగా ఏలూరులో విశేష సేవలందించారని, దంత సంరక్షణ మనిషి ఆరోగ్యంలో చాలా ప్రధానమని చెప్పారు. ఈ శిబిరాన్ని డాక్టర్ సురేంద్ర వర్మ ,డాక్టర్ కొమ్మిని మేఘన




నిర్వహించారు. కొమ్మిని జాన్ ఆండ్రూస్, కొమ్మిని జోస్, కొమ్మిని టోనీ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ రత్న మేరీ ప్రభృతులు పాల్గొన్నారు. డేవిడ్ మార్తమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి. చార్లెస్ వందన సమర్పణ చేశారు.

# టిడిపి నూతన కార్యాలయం ప్రారంభం

## హాజరైన మంత్రి నిమ్మల,పలువురు శాసనసభ్యులు






**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి)లి ఆధ్వర్యంలో వారి ఇంటి వద్ద నిర్మించిన నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంల డా. నిమ్మల రామానాయుడు (జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి), మంతెన రామరాజు (ఏపీఐఐసీ చైర్మన్, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్నివీరాంజనేయులు,పితాని సత్యనారాయణ, ఆచంట శాసనసభ్యులు,బొలిశెట్టిశ్రీనివాస్,ప్రభుత్వ విప్,తాడేపల్లి గూడెం శాసనసభ్యులు), ఆరిమిల్లి రాధాకృష్ణ,తణుకు శాసనసభ్యులు, మద్దిపాటి వెంకటరాజు,గోపాలపురం శాసన సభ్యులు, ఎం.డి షరీఫ్ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు, పొత్తూరి రామరాజు నర్సాపురం టీడీపీ ఇంచార్జి, ఈతకోట తాతాజీ తాడేపల్లిగూడెం బీజేపీ ఇంచార్జి, ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2011 సర్వే ఆధారంగా కులగణన చేపట్టాలి

## -ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ డిమాండ్

**కొవ్వూరు,మేజర్‌న్యూస్** : మాదిగలను, మాదిగ ఉప కులాలను, మాలలుగా చిత్రీకరించి గత వైయస్సార్ ప్రభుత్వం కుల గణన సర్వే ఆధారంగా కాకుండా 2011 సంవత్సరంలో నిర్వహించిన కుల గణన సర్వే ప్రకారం వర్గీకరణ జరిపించాలని ఉత్తర కోస్తా జిల్లాల ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ అన్నారు. ఆదివారం కొవ్వూరు ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ గత ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో చేపట్టిన కుల గణనలో మాదిగలను, మాదిగ ఉపకులాలను మాలలగా చిత్రీకరించి సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇలా చేయడం వలన మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా సాధించిన కులం వర్గీకరణ ఫలితం మాదిగ కులాలకు దక్కకుండా పోతుందన్నారు. ప్రభుత్వం డిసెంబర్ 31 నాటికి కుల గణన సర్వే పూర్తి చేయాలని ప్రకటించడం జరిగిందని, కుల గణనలో జరిగిన తప్పులను సరిదిద్ది మాదిగలకు న్యాయం జరగాలంటే కుల గణన గడువు తేదీని పెంచాలని అన్నారు. 2011 సర్వే ఆధారంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరిగేటి కాంతరాజు, గెడ్డం వినోద్, ముప్పిడి డానియల్, మనెల్లి నాని, కొక్కిరపాటి వెంకటేష్, గాలింకి రాము, గెడ్డం జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో అపశృతులు వద్దు

మొదటిపేజి తరువాయి

లైటింగ్‌సదుపాయం,కూర్చొనే సదుపాయం, టాయిలెట్ సదుపాయం కల్పించవలేను. వేడుక కార్యక్రమాలు నిర్వహించేవారు ప్రజలకు ప్రమాదం కలిగించేటటువంటి కార్యక్రమమైన, విన్యాసమైన నిషిద్ధం, ప్రేలుడు పదార్ధములు,ఫైర్‌అర్క్స్ ఉపయో గించుట పూర్తిగానిషిద్ధం అన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో లిక్కర్ సేవించుట, పేకాట ఆడుట నిషిద్ధం. వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గం.ల తరువాత వాడరాదు (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం). మద్యం త్రాగి వాహనములు నడిపే వారిపై, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడును. ఇందుకు గాను అన్ని కూడళ్ళలో అల్కో మీటర్లుఉపయోగించి మద్యము త్రాగి వాహనములు నడిపిన వారిని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అటువంటి సంఘటనల్లో మద్యము త్రాగి డ్రైఎ చేసినవారి వాహనాన్ని సీజ్ చేసి రికార్డులు స్వాధీనం చేసుకొని, నిందితులను సంబధిత కోర్టులలో హాజరు పెడతామని ఎస్పి తెలిపారు. ఎంవి చట్టం ప్రకారం వారికి రూ.10వేలు జరిమానా లేక 6 నెలల వరకు కారాగార శిక్ష లేదా రెండు విదించబడును,త్రాగి వాహనం నడిపి శిక్ష పడిన వాహనదారుని లైసెన్స్ రద్దు చేయుటకు గాను సెక్షన్ 20ఎంవి చట్టం ప్రకారం సిఫారసు చేయబడును. కూడళ్ళలో సి.సి. కెమేరాలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా రికార్డింగ్ చేసి, పోలీస్ కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించ బడును. ఆకతాయిలు మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్ లపై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు,డిజిటల్ కెమేరాలు ఉపయోగిస్తున్నాము.

వాహనాలను అతి వేగంగా నడపడం, సైలేన్సర్ తీసి వాహనాన్ని నడపడం, హారన్ అదే పనిగా మ్రోగించడం,రాంగ్ రూట్లలో డ్రైవ్ చేయడం, వాహనం పై విన్యాసాలు చేయడం, జిగ్‌జాగ్‌గా డ్రైవ్ చేయడం, ప్రమాదకరముగా వాహనములు నడపటం, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడము లాంటి చర్యలను నిరోదించడానికి ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపి వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పి శివ కిషోర్ హెచ్చరించారు.

# కోడిపందాలకు సిద్ధమవుతున్న భీమవరం

మొదటిపేజి తరువాయి

ఉపయోగిస్తారు. ఈజాతి కోళ్లుబలంగా,ధైర్యంగాఉండి, పందెంలో ప్రతిస్పందన శక్తి ఎక్కువగా ఉంటుందని భావిస్తారు. కోడిపందాలు భారతీయ సంస్కృతిలో పురాతన కాలం నుండి కొనసాగుతున్నాయి. 6000సంవత్సరాల క్రితమే పర్షియాలో కోడిపందాలు నిర్వహించబడినట్లు చరిత్రలో పేర్కొనబడింది. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా తూర్పు,పశ్చిమ గోదావరి,కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడిపందాలు విరివిగా నిర్వహించ బడుతున్నాయి. అందులోనూ సంక్రాంతి పండుగ సమయంలో భీమవరం ప్రాంతంలో కోడిపందాలు హైటెక్ హంగులతో నిర్వహించబడుతున్నాయి. ఎల్‌ఈడి స్క్రీన్లు,యాంకర్ల హడావుడి, డీజే సాంగులతో పందాలు మరింత ఆకర్షణీయంగా మారుతు న్నాయి. ఈ పందాలను చూసేందుకు ఇతర ప్రాంతాల నుండి భీమవరం ప్రాంతానికి వాహనాలు క్యూకట్టాయి. సంక్రాంతి పండుగ సమయంలో భీమవరం ప్రాంతంలో హోటల్ రూమ్‌లకు భారీ డిమాండ్ ఉంటుంది.

నవంబర్ నుంచే హోటల్స్ రూమ్‌లు బుక్ అయిపోతాయి. పండుగ నాలుగు రోజుల ప్యాకేజీ రూ.25వేల నుండి రూ.35వేల వరకు ఉంటుంది. ప్రముఖులకు లగ్జరీరూమ్స్ ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయి.

ఈ విధంగా కోడిపందాలకు భీమవరం మరోసారి వేదిక కాబోతోంది. కోడిపందాలు వేస్తే కఠిన చర్యలు ఉంటాయని చివరివరకు పోలీసు యంత్రాంగం హెచ్చరించడం, చివరకు ప్రజాప్రతినిధుల జోక్యంతో యధావిధిగా కోడిపందాలు జరగడం ఆనవాయితీగా జరిగిపోతున్నాయి. ఈసారి కూడా అదే తంతు కొనసాగ నుంది.

# పేదలకు పూర్తి ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజి తరువాయి

నష్టపోతున్న ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్ధిక సహాయం అందచేసి వారిని అన్నివిధాలుగా ఆదుకుంటా మన్నారు. ప్రేవేటు సంస్థలు, స్వచ్ఛంద సేవాసంస్థలు అందించే ఈ మెగా వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన మణిపాల్ హాస్పటల్ ,జివిఆర్ ట్రస్ట్ వారికి మంత్రి పార్ధసారథి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఇంటింటికి సర్వే చేయించి రోగ నిర్ధారణ ,నిరోధక చర్యలు చేపడుతుంద న్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం కనుక ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గత4నెలల క్రితం ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిద్వారా ఆర్ధిక సహాయం పొందవచ్చునని రాష్ట్ర మంత్రి పార్ధసారథి అన్నారు. పేద ప్రజలు డబ్బులు లేక వైద్యనికి దూరం అవ్వకూడదని అన్ని రకాల రోగాలను ఎన్‌టిఆర్ వైద్యసేవలో ప్రభుత్వం పొందుపరిచామని దానిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి తుంగలో తొక్కిందని ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఒక్క రూపాయి కూడా పేద ప్రజలకు అందజేయలేదని ఎద్దేవ చేశారు .పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము మాది అన్నారు.

# 10న జిల్లాలో ఎస్సీ కుల గణనపై తుది జాబితా ప్రకటన

మొదటిపేజి తరువాయి

సంబందిత రెవిన్యూ అధికారికి నివేదిస్తారని ఆమె తెలిపారు. వీటిని పునఃపరిశీలించి తహసీల్దారుకు సిఫారసు చేస్తారని, తహసీల్దారు,వీఆర్వో నివేదికలోని వివరాలు పరిశీలించి, తుది ఆమోదం తెలిపి ఆ వివరాల్ని పోర్టల్లో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు.

# రాజ్యాంగ పరిరక్షణ సామాజిక బాధ్యత

– ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంత రెడ్డి




ఏలూరు,మేజర్ న్యూస్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. హనుమంత రెడ్డి అన్నారు. ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం ఏలూరు యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం రాజ్యాంగం, పరిరక్షణ,ప్రజల కర్తవ్యం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సు ప్రోగ్రెసివ్ ఫోరం ఏలూరు యూనిట్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది పి ఎస్ చందు అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న ఎస్. హనుమంత రెడ్డి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే విశిష్టమైనదన్నారు.అలాంటి రాజ్యాంగంలోని మూల అంశాలను తొలగించే యత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రాజ్యాంగం అనేది ప్రభుత్వంలోని వివిధ శాఖల పనిని క్రమబద్ధీకరించేందుకు ఉద్దేశించిన యంత్రాంగం మాత్రమేనని పేర్కొన్నారు.రాజ్యాంగం కొన్ని నిర్దిష్ట పార్టీలను అధికారంలోకి తెచ్చేందుకు ఉద్దేశించినది కాదని స్పష్టం చేశారు.

రాజ్యాంగం ఎంత మంచిదైనా పాలకులు సరైన వారు కాకపోతే ఆరాజ్యాంగం, ప్రజా రాజ్యాంగం అనిపించుకోదన్నారు. రాజ్యాంగ వ్యవస్థలైన ఎన్నికల కమిషన్ తన జేబు సంస్థగా మార్చుకొని గత ఎన్నికలలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. దేశంలో పోలైన ఓట్ల కంటే 5 కోట్ల ఓట్లు అదనంగా లెక్కింపులో కి వచ్చాయని ఈ కారణంగా తనకు అనుకూలురైన 39 మంది పార్లమెంటు సభ్యులు ఎన్నికయ్యారని ధ్వజమెత్తారు.సభకు ప్రోగ్రెసివ్ ఫోరం ఏలూరు యూనిట్ అధ్యక్షులు పిఎస్ చందు మాట్లాడుతూ రిపబ్లిక్ డేను ప్రజా రిపబ్లిక్ డేగా నిర్వహించాలన్నారు. ప్రజలకు స్వేచ్ఛ కావాలని అయితే అతి స్వేచ్ఛను రాజ్యాంగం నియంత్రిస్తుందన్నారు. సదస్సుకు ప్రోగ్రెసివ్ ఫోరం నాయకులు, ప్రముఖ న్యాయవాది పి.పి.శాస్త్రి స్వాగతం పలుకుగా ప్రోగ్రెసివ్ ఫోరం ఏలూరు యూనిట్ కార్యదర్శి మన్నవ యామిని వందన సమర్పణ చేశారు.

# 1వ తేదీనే టెన్షన్‌గా పెన్షన్ అందిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానిదే

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రతినెలా 1వ తేదీనే టెన్షన్‌గా పెన్షన్ అందిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. తమకు జై కొట్టిన వారికే సంక్షేమాలు అమలు చేసిన గత వైసిపి ప్రభుత్వ పెద్దలు,, పారదర్శక విధానాలకు తిలోదకాలిచ్చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి నేనున్నానంటూ భరోసా కల్పించారు. అన్నివిధాలుగా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. పలువురు తమకు పెన్షన్లు మంజూరు చేయాలని విన్నవించగా, మరికొందరు ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. అలాగే మరికొన్ని సమస్యలను కూడా స్వీకరించిన ఎమ్మెల్యే చంటి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పెన్షన్ల మంజూరు నుండి ఇళ్లు కేటాయింపు వరకూ అన్నింటా చేతివాటం చూపించిన గత వైసిపి ప్రజాప్రతినిధులు ప్రజాధనం కాజేశారని ధ్వజమెత్తారు. తిరిగి ఏలూరు నియోజకవర్గంలో సుస్థిర పాలనను స్థాపించే దిశగా కృషిచేస్తున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు త్రిపర్ణ రాజేష్, నాయుడు సోము తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కార్మికులకు ఉపాధి భద్రతతో కూడిన చట్టం చేయాలి




ఏలూరు,మేజర్ న్యూస్: మార్కెట్ యార్డ్ ఆవరణలో ఐఎఫ్‌టియు అనుబంధ ఏలు జట్టు కార్మిక సంఘం యూనియన్ ప్రెసిడెంట్ జగ్గరపు రమణ అధ్యక్షతన సభ జరిగినది. ఈ సభకు వక్తలుగా ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు (యు.వి) మాట్లాడుతూ దేశంలో మోడీ సర్కార్ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మిక హక్కులు హరించే విధంగా ఉన్నాయని,అనేక పోరాటాలు, రక్త తర్పణలు,జైలు జీవితాలు, ప్రాణత్యాగాలు, చేసి ఆనాడు కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను ఒక్కొక్కటిగా తొలగిస్తూ ప్రశ్నించిన కార్మిక వర్గాన్ని జైల్లోకి పంపే మోడీ పాశిష్ట దాడులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమర శంఖం పునాలని ఆనాడే కార్మిక హక్కుల పరిరక్షణ ఉంటాదని కార్మిక వర్గానికి పిలుపునిచ్చినారు. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ రాజ్యాంగ నిర్మాతలను హేళన చేసే అమిత్ షా విధానాలకు వ్యతిరేకంగా కార్మిక ఉద్యమాన్ని తీవ్రతం చేయాలని కోరారు. ఐఎఫ్‌టియు అనుబంధ మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్‌లి ప్రెసిడెంట్ రెడ్డి అప్పలనాయుడు, ఐఎఫ్‌టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకటరావు, ఐఎఫ్‌టియు ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు మాట్లాడారు. ఐఎఫ్‌టియు నగర నాయకులు ఘడసాల రాంబాబు,ముంగం అప్పారావు, సందకం అప్పారావు, నాగేశ్వరరావు, ఈశ్వరరావు, అన్నవరం, తిరుపతిరావు, పి.విష్ణు, నాయకత్వం వహించారు. ఈ సభలో పాల్గొని మాట్లాడిన వక్తలు పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు కాకినాని, సిఐటీసి జిల్లా కార్యదర్శి కే.వి.రత్నం,మీసాల రమణ ,త్రినాథ్, శ్రీను, గునుపూడి, జనార్ధన్, పెంటయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఈ సభ సందర్భంగా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది యూనియన్ గౌరవ అధ్యక్షులుగా యు వెంకటేశ్వరరావు, (యువి) అధ్యక్షులుగా జగ్గవరపు రమణ, ఉపాధ్యక్షులుగా సందకం అప్పారావు, తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, సహాయ కార్యదర్శి గడసాల రాంబాబు,ఈశ్వరరావు, కోశాధికారి ముంగం అప్పారావు, సహాయ కోశాధికారి జి.నాగేశ్వరరావు , 9 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# ఎరువులు కొరత నివారించాలి

– రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలి



ఏలూరు,మేజర్ న్యూస్: రబీ సాగు చేస్తున్న రైతులకు ఎరు వులు దొరకక ఇబ్బ ందులు పడు తున్నారని, ఎరువులు కొరత నివారించాలని, రైతులకు అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్య దర్శి కె.శ్రీనివాస్ కోరారు. ఆదివారం ఏలూరు, అన్నే భవనంలో ఆయన ఎరువులు కొరతపై మాట్లాడారు. డి.ఎ.పి, యూరియా, పొటాష్,కాంప్లెక్స్ ఎరువులు రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో లేవన్నారు. ప్రవేట్ వ్యాపారులు వద్దనే కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. ఎరువులు కొరత ఉందని సాకు చూపి అధిక ధరలకు అమ్ముతున్నారనిచెప్పారు. కొంతమంది వ్యాపా రులు అధిక ధరలకు ఎరువులు అమ్మడంతో రైతులు, కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న వ్యాపారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని, అందుకు వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో ఎరువులు నిల్వల వివరాలు ప్రకటించాలన్నారు. ఎరువులు కొరత లేకుండా చూడాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# దేశ సమైక్యత, మతసామరస్యాన్ని కాపాడుకుందాం

– నూతన సంవత్సరానికి స్వాగతం

: సిపిఎం కరపత్రాల ఆవిష్కరణ



ఏలూరు,మేజర్ న్యూస్: దేశ సమైక్యతను, మత సామరస్యాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రవి అన్నారు. ఆదివారం స్థానిక ఉద్దరాజు రామం భవనంలో సిపిఎం నాయకులు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎ.రవి మాట్లాడుతూ స్వేచ్ఛ, సామరస్యం, సమానత్వం ప్రజల నడుమ నెలకొన్నప్పుడే ఏ అభివృద్ధికైనా ప్రయోజనం, సుస్థిరత తోడవుతాయని చెప్పారు.

నిజమైన ప్రజాస్వామ్యానికి అర్థం ఇదేనన్నారు.మతోన్మాద చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. దేశంలో మైనార్టీలకు భద్రత కల్పించాలన్నారు. బంగ్లాదేశ్లో మైనార్టీలుగా ఉన్న హిందువులపై జరుగుతున్న దాడులను సిపిఎం ఖండిస్తుందన్నారు. హిందూ దేవాలయాలపై హిందులకే ఆధిపత్యం అంటూ విజయవాడలో విశ్వహిందూ పరిషత్ తలపెట్టిన ర్యాలీని ప్రస్తావిస్తూ ఆలయాల్లో మతక్రతువులు ఆ మతసాంప్రదాయాలను అనుసరించే జరుగుతున్నాయని, దేవదాయ ఆస్తులతో నిర్వహించే మతేతర సేవా కార్యక్రమాల్లో ప్రభుత్వ పర్యవేక్షణ అనివార్యమన్నారు. దేవాలయాల్లో అన్ని కులాల వారికిస్వేచ్ఛ ప్రవేశం ఉండాలన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కరు అవమానించడం దారుణమన్నారు. అమిత్షాకు కేంద్ర హోం మంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ, జిల్లా నాయకులు తామా ముత్యాలమ్మ, ఎస్.మహంకాళీరావు, ఎ.అప్పలస్వామి, ఎం.సత్యం, ఎన్.సాయి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే 'మద్దిపాటి'





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పర్యటించారు. గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ నుండి సూపర్ బజార్ వరకు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డును నాణ్యతా పరిణామాలు పరిశీలించి నాణ్యతలో ఏ విధమైన అవకతవకలు జరిగిన సహించబోమని కాంట్రాక్టర్‌కు సూచనలు ఇచ్చారు.అలాగే ప్రధాన రహదారి ఆర్అండ్‌బి రోడ్డు ఆక్రమణలను పరిశీలించారు.

అనంతరం గ్రామంలో డంపింగ్ యార్డ్ బైపాస్ రోడ్లను పరిశీలించి త్వరలోనే ఈసమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇటీవల హఠాన్మ రణం చెందిన మండల బీసీ సెల్ అధ్యక్షులు రేవూరి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను, కోపల్లి రవీంద్రబాబు కుటుంబ సభ్యులను,సాయం పాలెం బసిరెడ్డి చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఎవరికి ఏ విధమైన ఇబ్బంది కలిగినా వెంటనే పరిష్కరి పరిష్కరించివారికి అండ దండగా ఉంటామన్నారు.ఈ క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంకాసత్య నారాయణ, ఇమ్మడిరత్నాజీ, మట్టపర్తి రూపేష్ కుమార్,మండల తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు,జనసేన మండల పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహ మూర్తి, అంజి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బండారును పరామర్శించిన ప్రముఖులు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తండ్రి ప్రతాప్ నాయుడు ఇటీవల మృతి చెందారు. ఆదివారం మండలంలోని సరిపల్లి గ్రామం బండారునివాసంలో మాధవ నాయుడుని టిడిపి జిల్లా అధ్యక్షులు,ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు,తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ కూటమి నాయకులు,వివిధ సంఘాల నాయకులు కలిసి పరామర్శించారు. ప్రతాప్ నాయుడు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.

# 400 లీటర్ల బెల్లపు ఊట ద్వంసం : కేసు నమోదు



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి తోటపల్లి గ్రామ సమీపంలో ఆదివారం 400 లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేసి,కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి,నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాలలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన నాటు సారా తయారు చేసిన, అమ్మిన,కలిగి ఉన్న నేరమని,నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సప్లై చేసే వ్యాపారుల పైన,నాటు సారా తయారీ ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9440902462కి సమాచారం తెలియజేసిన, వెంటనే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరములను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ దాడులలో నూజివీడు ప్రొహిబిషన్,ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వై.ఈశ్వర రావు, యం.ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాంటిసోరి మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు 980 మంది హాజరు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** లజపతిరాయ్ పేట మాంటిసోరి జూనియర్ కళాశాలలో ఈరోజు ఉదయం 10 గంటలకు, తిరిగి సాయంత్రం ఐదు గంటలకు టెన్త్ క్లాస్ చదువుతున్న ఆడపిల్లలకు మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించ బడింది.ఈ టెస్ట్‌లో సుమారు 980 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ టెస్టులో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు, ఇంటర్మీడియట్ లో ఉచిత విద్యతోపాటు 5 లక్షల రూపాయల స్కాలర్షిప్లు అందజేస్తామని సెక్రెటరీ కృష్ణ వర్మ విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, విద్యార్థి దశలో ప్రతిభ కనబరిచిన వారికే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, వారే జీవిత లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని అన్నారు.పరీక్షకు హాజరైన ప్రతి విద్యార్థికి 120 రూపాయల విలువ కలిగిన న్యూ మోడల్ క్వశ్చన్ పేపర్ బుక్లెట్ ఉచితంగా అందజేశారు. 50 మార్కులకు గాను పూర్తి ఆబ్జెక్టివ్ విధానములో నిర్వహించిన ఈ పరీక్షలో, పాలకొల్లు పట్టణంతో పాటు పరిసర గ్రామ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు కూడా హాజరయ్యారు. విద్యార్థులకు ఈ టెస్టును వచ్చే ఆదివారం అంటే జనవరి ఐదో తేదీ ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ ఎస్ పి ఎస్ ప్రకాష్ రావు తెలియజేశారు.


# వీరవాసరం రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి : నాగేంద్ర కుమార్





**వీరవాసరం,మేజర్ న్యూస్:** సౌత్ సెంట్రల్ రైల్వే ఆర్ యు సి సి నెంబర్ జక్కంపూడి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ వీరవాసరం రైల్వే స్టేషన్ సమస్యలు కృషి చేస్తానని,కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మకి సంపూర్ణ సహకారాలు అందజేస్తానని అన్నారు. యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.త్వరలో నాగర్సోల్ రైలు వీరవాసంలో ఆగుతుందని తెలిపారు. వీరవాసరం, శృంగ వృక్షం రైల్వే స్టేషన్ రోడ్లు బాగు చేయడానికి చర్యలు తీసుకుంటా నన్నారు. ఈ కార్యక్రమంలో వీరవాసరం వాటర్ డిస్ట్రిబ్యూటీ కమిటీ కమిటీ చైర్మన్ ఆకుల లీలా కృష్ణ మాట్లాడుతూ నీటి సంఘాల పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామనీ రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వీరవాసరం రైల్వే స్టేషన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు కోరారు. ఈ మేరకు వినతి పత్రం జక్కంపూడి నాగేంద్ర కుమార్‌కు సమర్పించారు. జక్కంపూడి నాగేంద్ర కుమార్, ఆకుల లీలా కృష్ణ. ఇర్రింకి బలరామమూర్తి, కర్రీ చిన్నారావును సన్మానించారు. కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డాల రాము, వీరవల్లిరామకృష్ణ, కామిశెట్టి విజయలక్ష్మి, కురెళ్ళ నరసింహారావు, వెంద్ర దివాకర్, ఎర్రం శెట్టి సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా రోడ్ల ప్యాచ్ వర్క్‌లు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు నియోజకవర్గంలో పాడైపోయిన తారు రోడ్లను శరవేగంగా సంక్రాంతిను దృష్టిలో పెట్టుకుని చక్‌చకపనులను ప్రారంభించారు.ఉల్లంపర్రు నుండి మార్టేరు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి,

# ముళ్ళపొదలను తొలగించండి సార్.... కళ్ళు పోయేలా ఉన్నాయి

**- గిరిజన గ్రామాలకు వెళ్లే రోడ్లు ఒక్కరూ పట్టించుకోరు**

**- వంతెన పక్కన చెట్ల వలన ప్రమాదం ఉందంటున్న ప్రజలు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** వంతెన పక్కన ఉన్న చెట్లు ముళ్ళపొదలను తొలగించండి సారు అంటూ గిరిజనులు వేడుకుంటున్నారు. మండలంలోని మడకం వారి గూడెం స్టేజ్ వద్ద జాతీయ రహదారి నుంచి ఇతర గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు వాగు పైన వంతెన నిర్మించారు. ఆ వంతెనకు ఇరువైపులా పెద్ద చెట్లు ముళ్ళపొదలు పెరిగిపోయాయి. కంచెఇతనం చెట్లు వంతెన పైకి రావడంతో ప్రయాణసమయంలో తలకి ముళ్ళు గుచ్చుకునిగాయాలు ఏర్పడుతున్నాయని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాత్రి సమయంలో అయితే మరింత ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇటువంటి పనులు చేసేందుకు అవకాశం ఉన్నప్పటికీ మండల అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆరోపిస్తున్నారు. ఎవరికి పనికిరాని పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఎన్ఆర్ఈజీఎస్ శాఖ చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. చిన్నపాటి మొక్కలు పెరిగి పెద్దయి మహావృక్షాలుగా మారుతున్నాయని దానివలన రాబోయే రోజుల్లో వంతెనకి ప్రమాదం సంభవిస్తుందని పేర్కొంటున్నారు. వంతెన మరమ్మతులకు గురైతే ఎవరూ పట్టించుకోరని ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు ఇరువైపులా ఉన్న ముళ్ళపొదలను చెట్లను తొలిగించాలని కోరుతున్నారు.

## లయన్ కొమ్ముల మురళికి మాతృవియోగం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక విజయ లాబ్ అధినేత లయన్‌కొమ్ముల మురళీకృష్ణ తల్లి శనివారం రాత్రి మృతి చెందారు, కొమ్ములసత్యవతి (80) పట్టణానికి చెందిన ప్రముఖులు భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# హిందూ ధర్మ రక్షణ సభకు తరలిరండి





**– విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు పిలుపు**

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** హిందూ ధర్మ పరిరక్షణ దేవాలయాల స్వయం ప్రతిపత్తి గోసంరక్షణల కోసంమతమార్పిడులకు వ్యతిరేకంగా హిందువులంతా సంఘటితమై జనవరి 5న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయ వాడలో జరగబోయే హైందవ శంఖారావానికి తరలిరావాలని విశ్వహిందూ పరిషత్ ప్రముఖ హైందవ శంఖారావం రాష్ట్ర కన్వీనర్ తనికెళ్ల సత్య రవికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రసార రథంతో గ్రామాల్లో పర్యటించారు. హైందవ శంఖారావానికి రాష్ట్రం నలుమూలల నుంచి దేశవ్యాప్తంగా పదివేల బస్సులు, 15 ట్రైన్లలో వేలాది స్కూటర్లతో ర్యాలీలతో శంఖారావంసభకి తరలివస్తున్నట్లు పేర్కొన్నారు. సుమారు 3 లక్షల మంది 4 నుంచి ఐదు లక్షల వరకు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. వచ్చిన వాళ్ళకి రూట్ మ్యాప్ ఇస్తున్నారని, వచ్చిన హిందూ బంధువులందరికీ కూడా ఇబ్బందులు ఏమి లేకుండా వాళ్లకి మంచినీటిని, ఆహార వసతి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఏలూరు జిల్లాలో ప్రచార రథాలను గారపాటి తపన చౌదరి అందజేస్తున్నారని హైందవ శంఖారావం ను విజయవంతం చేయడానికి ప్రచారమాధ్యమాలు కృషి చేయాలని కోరారు. హైందవ శంఖారావం సభకి హిందువులందరు స్వచ్ఛందంగా తరలిరావాలని హైందవ శంఖారావం వేదుల జనార్ధనరావు, రేపాక గోపాలరావు, కక్కిరాల మురళి, చిన్ని దుర్గారావు,కొత్తూరు మోహన్ రావు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# మహిళా అభయ రక్షక దళం గస్తీ చర్యలు





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కాంతిప్రియ వారి సిబ్బందితో ఆదివారం మహిళా అభయ రక్షక దళం జిల్లావ్యాప్తంగా గస్తి నిర్వహించారు. ఏలూరు టౌన్ పరిధిలో ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టల్ మహిళా అభయ రక్షక దళం సందర్శించి విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ను గురించి తెలియజేస్తూ మహిళా చట్టాల పట్ల అవగాహనను కల్పించారు. మహిళలకు రక్షణ, ఆకతాయి వేధింపుల నివారణ, నేరాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. మహిళా అభయ రక్షక దళ సభ్యులు కోడెలు చాటపరు ప్రాంతాలలో పర్యటించి ప్రజలు ఏదైనా ఆపద సమయాల్లో డయల్ 112 ద్వారా సహాయం పొందవచ్చని, పోలీస్ వారు 10 నిమిషాల్లో చేరుకుంటారని తెలిపారు. సైబర్ నేరాలు ఎదురైతే 1930కి ఫిర్యాదు చేయాలని, సెంట్రల్ సైబర్ సెల్ ద్వారా సమస్య పరిష్కారం పొందవచ్చని సూచించారు. చుట్టుపక్కల అసాంఘిక కార్యకలాపాలను గుర్తించి 95550351100 వాట్సాప్ నెంబర్‌కు సమాచారాన్ని పంపించాలని ప్రజలను కోరారు.

## జీ తెలుగు డబుల్ బొనాంజా.. సరిగమప పార్టీకి వేళాయెరా డిసెంబర్ 31 రాత్రి 10 గంటలకు, సరికొత్త సీరియల్ చామంతి జనవరి 1న ప్రారంభం ప్రతిరోజు రాత్రి 8:30 గంటలకు !

**ఏలూరు,మేజర్ న్యూస్:** అనునిత్యం వినోదం పంచే కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరిన్ని వినోదభరిత కార్యక్ర మాలతో 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూనే, నూతన సంవత్స రానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. ఇటీవల ఖమ్మంలో ఘనంగా జరిగిన 'సరిగమప పార్టీకి వేళాయెరా' కార్యక్రమాన్ని డిసెంబర్ 31, రాత్రి 10 గంటలకు ప్రసారం చేయనుంది. ఆసక్తికరమైన మలు పులు, అదిరిపోయే ట్విస్ట్‌లతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో ఆకట్టుకునే అంశంతో సాగే చామంతి సీరియల్ను నూతన సంవత్సర కానుకగా అందిస్తోంది. 'సరిగమప పార్టీకి వేళాయెరా' డిసెంబర్ 31, సరికొత్త సీరియల్ చామంతి జనవరి 1న(బుధవారం) ప్రతిరోజు రాత్రి 8:30 గంటలకు,మీ జీ తెలుగులో! చలాకీ అమ్మాయి అయిన చామంతి (మేఘనా లోకేష్) తన కుటుంబంతో ఊరిలో జీవిస్తుంది. చామంతి కుటుంబం ఆ ఊరిలో జమీందారీ ఇంట్లో నమ్మకంగా పని చేస్తుంది. చామంతి తండ్రి – రామచంద్రయ్య (ప్రభాకర్), తల్లి మూగ. చామంతి అక్క రోజా వాయుపుత్ర ఎయిర్లైన్స్ ఎయిర్ హోస్టెస్గా పనిచేస్తుంది. ఇక జమీందారీ కుటుంబ సహాయంతో ఎదిగిన వ్యక్తి వాయుపుత్ర ఎయిర్లైన్స్ ఎండీ హర్షవర్ధన్. అరుణ్, ప్రేమ్ హర్షవర్ధన్ వారసులు. పల్లెటూర్లో ఉండే చామంతి హైదరాబాద్ ఎలా చేరుకుంది?




చామంతి, ప్రేమ్ మధ్య ప్రేమ ఎలా చిగురిస్తుంది? రోజా హర్షవర్ధన్ ఇంటికి ఎలా చేరుకుంటుంది? వంటి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే చామంతి సీరియల్ చూడాల్సిందే. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథాంశంతో చామంతి సీరియల్ ప్రేక్షకులను అలరించనుంది. ఇటీవల ఖమ్మం వేదికగా జీ తెలుగు నిర్వహించిన న్యూ ఇయర్ స్పెషల్ ఈవెంట్ సరిగమప పార్టీకి వేళాయెరా కార్యక్రమాన్ని 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ప్రసారం చేస్తోంది. యాంకర్ రవి,లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సరిగమప గాయనీగాయకులు జీ తెలుగు సీరియల్ నటీనటులతో పోటీపడ్డారు. మేఘసందేశం సీరియల్ నుంచి గగన్ (అభినవ్), భూమి (భూమిక), నిండు నూరేళ్ల సావాసం సీరియల్ నుంచి అమరేంద్ర (రిచర్డ్ జోస్), అరుంధతి (పల్లవి గౌడ) భాగమతి(నిసర్గ గౌడ), చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ నుంచి మిత్ర (రఘు),లక్ష్మి (మహి గౌతమి) తదితరులు పాల్గొని అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.ఈ వేదికపై ప్రతిభావంతులైన దివ్యాంగులను ప్రోత్సహించింది జీ తెలుగు. 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలుకుతూ అభిమానుల కోలాహలంతో సాగినఈకార్యక్రమాన్ని మీరుమిస్‌కాకుండా చూసేయండి.

## గత ఐదేళ్ల వైసిపి పాలనలో విద్యుత్ సంక్షోభం



**కలిదిండి,మేజర్ న్యూస్,** గత వైసీపీ ప్రభుత్వంలో పెంచిన కరెంటు చార్జీలపై వైసిపి పోరుబాట పేరుతో చేసిన ధర్నాలు సిగ్గుచేటు అని రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి విధ్వంస విధానాలు అడ్డు అదుపు లేని అవినీతితో విద్యుత్ రంగం సంక్షోభంలో పడిందని నాటి జగన్మోహన్ రెడ్డి పాపాలే శాపాలుగా మారి విద్యుత్ ఛార్జీలు పెరిగాయని తెలిపారు. గాడి తప్పిన విద్యుత్ రంగాన్ని నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించిందని తెలిపారు. వైసీపీ నాయకులు చేసిన ధర్నాలకు ప్రజల్లోనే కాదు సొంత పార్టీలోనూ స్పందన కరువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం,అభివృద్ధి కమిటీ చైర్మన్ అంద్రాజు దుర్గారావు,తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోపనాతి వెంకటేశ్వరరావు, బూత్ కమిటీ కన్వీనర్ తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు.నాయకులు తిరుమని పాండురంగారావు, నడకుదిటి వెంకటరమణ, మోకా పెద్దిరాజు, తిరుమల శెట్టి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉండగా ప్రజలను వంచించారు : జనసేన యువనేత తెన్నేటి



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** వైసి పి ప్రభుత్వం ఇంధన సర్దుబాటు, ట్రూ అప్ చార్జీల పేరుతో ఐదేళ్ల పాటు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచి పీడించుకు తిని ఇప్పుడు దొంగ నిరసనలు చేయడం హాస్యాస్పదం అని ఎంఆర్పి ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షాలేమ్ సామాజిక సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు,జనసేన యువ నాయకులు తెన్నేటి సురేష్ మాదిగ అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో రెండు నెలలకొకసారి వచ్చే విద్యుత్ బిల్లులను జగన్ ప్రభుత్వం వచ్చాక నెలకే బిల్లులు వసూలు చేశారని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం చివరి రెండేళ్లలోనే రూ.20వేల కోట్లకు పైగాభారం ప్రజల పై వేసిందని విమర్శించారు. ఆదివారం నర్సాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారం నుంచి దిగిపోయే ముందు కూడా రూ.12,849 కోట్ల ఎఫ్‌పీసీసీఏ చార్జీల వసూలుకు అనుమతి తీసుకున్నది మీ ప్రభుత్వం కాదా 2022లోనే రూ. 8113.60 కోట్ల ఇంధన సర్దుబాటు చార్జీల కోసం ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపలేదా అని ప్రశ్నించారు. చేసిందంతా చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విషం కక్కడం సిగ్గుచేటన్నారు.మీ పరిపాలన నచ్చకే ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టారని ఎన్ని నాటకాలు ఆడినా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని సురేష్ అన్నారు.

## శ్రీవారిని దర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ దంపతులు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం తిరుమల తిరుపతి దేవస్థానంవారు గోవిందగిరిపై నిర్మించి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రాన్ని ఐఏఎస్ అధికారులు (దంపతులు) ఆదివారం సందర్శించారు. ఏఎస్ఆర్ (పాడేరు) జిల్లా జాయింట్ కలెక్టర్ ఎంజె.అభిషేక గౌడ, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ కెఆర్, వారి కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ అధికారులు నారాయణరాజు, ఆలయ సిబ్బంది, గోవిందగిరి శ్రీవారి సేవక బృందం (కో–ఆర్డినేటర్) నల్లమిల్లి వేంకట రామారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు సాయిరాంశర్మ వేద వచనాలతో ఆలయ అర్చకులు పార్థశ్రీనివాస్, శ్రీమణికంఠ ప్రత్యేక పూజలు చేసి, ఐఏఎస్ అధికారులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

# 30 నుండి జరిగే కానిస్టేబుల్ దేహ ధారుఢ్య పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**– జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పోలీసు అధికారులు సిబ్బంది సమిష్టి, సమన్వ యంతో పని చేసి పారదర్శకంగా దేహదారుఢ్య పరీక్షలు నిర్వహణ చేయాలి అని అభ్యర్థులు నిర్ణీత తేది, సమాయనికి హాజరు కావాలి అని జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు కానిస్టేబుల్ నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి ఏలూరు,పశ్చిమ గోదావరి జిల్లాకు సంభందించి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణులైన మొత్తం అభ్యర్థులు 4976 మంది అని మహిళలు(979),పురుషులు(3997) అభ్యర్థులకు ఏలూరు జిల్లా పోలీస్ ఆర్మ్డ్ పోలీస్ రిజర్వ్ పరేడ్ మైదానంలో డిసెంబర్ 30వ తేది నుండి జనవరి 9 తేది వరకు వరకు దేహ దారుఢ్య పరీక్షలు జరగనున్నాయని, మహిళా అభ్యర్థుల కొరకు జనవరి 3 తేదీ,4 తేదీలలో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలియ చేశారు. దేహ దారుఢ్య పరీక్షల నిర్వహణ విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో ఆదివారం ఉదయం జిల్లా పోలీసు ఆర్మ్డ్ రిజర్వ్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ సమావేశంను నిర్వహించి సిబ్బంది పోటీ పరీక్షలు హాజరయ్యే అభ్యర్థులు పట్ల నిర్వహించవలసిన విధి విధానాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు.

– అభ్యర్థులకు సూచనలు – దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులు తమతో పాటుగా నోటిఫికేషన్ లో పొందుపరచిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ అన్ని తప్పకుండా తీసుకురావాలి అని, ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురని ఎడల అభ్యర్థులను పోటీ పరీక్షలకు అనుమతించబడదని,కాల్ లెటరు లో తెలిపిన ఒరిజినల్ సర్టిఫికేట్ లతో పాటు ఒక సెట్ అటెస్టెడ్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా సమర్పించవలసినదిగా తెలియ చేయడమైనది. నిర్ణీత సమయానికి అభ్యర్థి హాజరు కాని యెడల అభ్యర్థులు మైదానంలోకి అనుమతించబడరు. అభ్యర్థి ఒక్కరికి మాత్రమే మైదానంలోకి అనుమతి. స్నేహితులు, బంధువులు కుటుంబ సభ్యులకు అనుమతి లేదు. అభ్యర్థులు ఒకసారి గ్రౌండ్ లోనికి ప్రవేశించిన తరువాత అన్ని పరీక్షలు పూర్తి అయిన తరువాతే బయటికి అనుమతించ బడును. పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ కు సంబంధించిన ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ కల్పించే దళారీలు మాటలు నమ్మవద్దని, ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రచారం చేసే వారి సమాచారాన్ని పోలీసు వారికి తెలియ చేసిన యెడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియ చేశారు.అట్టి వ్యక్తులు తారస పడితే ఫోన్ నెంబర్ 9550351100 లేదు తెలపాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి ఎన్ సూర్యచంద్రరావు, ఏఆర్ అతనపు ఎస్పి ఎన్ఎస్ఎస్ శేఖర్,పశ్చిమగోదావరి జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు, ఈస్ట్ గోదావరి ఎస్పీఎల్ చెంచి రెడ్డి ,ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్, ఏ.ఆర్ డిఎస్పీ బి.చంద్ర శేఖర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ లు మల్లేశ్వర రావు,బి అది ప్రసాద్ ,డీఎస్పీలు ఇన్స్పెక్టర్లు ,ఎస్ఐలు ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 237 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లాలో ఇప్పటివరకు 237 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని, భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలో రెవిన్యూ సదస్సుల నిర్వహణ ద్వారా ప్రజల నుంచి భూ సంబంధ, రెవిన్యూ శాఖల పరంగా మ్యుటేషన్, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలు, పట్టాదారు పాసు పుస్తకాలు తదితర సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. 20 మండలాల్లోని 320 రెవెన్యూ గ్రామాలకుగాను 237 గ్రామాలలో రెవెన్యూ సదస్సులను శనివారం నాటికి పూర్తి చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ 13 నుంచి ప్రారంభించిన రెవెన్యూ సదస్సులు జనవరి 8వ తేదీతో ముగుస్తాయన్నారు. రెవిన్యూ సదస్సులకు 12,691మంది ప్రజలు హాజరైనట్లు తెలిపారు. 3,172 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని, వీటిలో 319 ఫిర్యాదులను ఇప్పటికే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రెవిన్యూ సదస్సులలో అందిన విజ్ఞప్తులను 45 రోజులలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. జనవరి 8వ తేదీ వరకు ఆయా గ్రామల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులలో ప్రజలు పాల్గొని తమ భూములకు సంబందించిన సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు.

# శ్రీ గణపతి సచ్చితానంద స్వామిని దర్శించుకొన్న మంత్రి పార్థసారధి

**– శ్రీశ్రీశ్రీ దేవ,దేవ,దత్త దేవుని అనుగ్రహముతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో నిర్మించిన దేవ, దేవ దత్త ఆశ్రమంలో గల శివాలయ పునర్నిర్మాణానికి విశిష్ఠ అతిథిగా విచ్చేసిన అవధూత దత్త శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారిని ఆదివారం రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం దత్త ఆశ్రమం ప్రాంగణంలో నిర్మించిన దేవ, దేవ, దత్త, స్వామివారిని, మహాగణపతి వారిని, ఆనంతేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి వేదపండితులు, శ్రీశ్రీ దత్త విజయానంద స్వామివార్ల ఆశీర్వచనం తీసుకొన్న మంత్రి మాట్లాడుతూ దత్త స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దేవ, దత్త స్వామి అనుగ్రహముతో ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. స్వామి వారి ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం అందిస్తామన్నారు. దత్త స్వామి వారి అనుగ్రహముతో కూటమి ప్రభుత్వం ద్వారా అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు, అర్హులైన వికలాంగులందరికి పెన్షన్లు ఇప్పించే బాధ్యత తమదేన న్నారు. స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశామని,ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూమన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు,జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం జనసేన కూటమి ప్రతినిధులు, నాయకులు, భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొందారు.

## దెందులూరులో హైందవ శంఖారావంకు మద్దతుగా బైక్ ర్యాలీ



**దెందులూరు,మేజర్ న్యూస్:** హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయ వాడలో జనవరి ఐదో తేదీన నిర్వహిస్తున్న హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు మద్దతుగా దెందులూరు రామదండు ఆధ్వర్యంలో దెందులూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించారు. దెందులూరులోని శివాలయం వద్ద నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ గ్రామంలోని ఎన్టీఆర్ బొమ్మ సెంటర్, ఇంద్రవనం, 9వ వార్డు, రామాలయం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించారు. హిందువుల ఐక్యత వర్ధిల్లాలి అని గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అని నినాదాలు చేస్తూ నిర్వహించిన బైక్ ర్యాలీకి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. హైందవ శంఖారావంకు మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకు న్నారు. ఈ కార్యక్రమంలో హైందవ శంఖారావం దెందులూరు కన్వీనర్ మేడిచర్ల కృష్ణ,రామదండు మిరపల రాజేష్, మెరుగు వీర్రాజు, జోషుల చంద్రశేఖర్, పందురి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో కైకలూరు శ్రీ చైతన్య విద్యార్థుల హవా





**కైకలూరు, మేజర్ న్యూస్,** స్థానిక కైకలూరు శ్రీ చైతన్య స్కూల్లో నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలంపియాడ్ లెవెల్ 1లో కైకలూరు శ్రీ చైతన్య విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. ఏ టి ఎస్ ఓ–19, ఈ టి ఎస్ ఓ–116, జి టి ఎస్ ఓ–47, ఎం టి ఎస్ ఓ–136, ఎస్ టి ఎస్ ఓ–83 మొత్తం 411 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ కి అర్హత సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ డి. సురేంద్ర మాట్లాడుతూ కైకలూరు శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని దానికి కారణం స్కూల్లో నిర్వహించేటువంటి ఎకడమిక్ ప్రోగ్రామ్ అని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏటీఎం ఎస్ పార్థసారధి, ఏలూరు రీజనల్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయ భాస్కర్, జోనల్ అకాడమిక్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ఏవో పి దానయ్య, పాఠశాల డీన్ పీ నరేష్ కుమార్, పాఠశాల సి ఇంచార్జ్ జిఎస్ బాబు, పాఠశాల ప్రైమ్రీ ఇన్చార్జ్ కే స్వర్ణలత, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి రూ.10వేలు సహాయం చేసిన 'పెరికె'



**ఉంగుటూరు,మేజర్ న్యూస్:** కైకరంలో బేతేలు చర్చి నిర్మాణానికి చర్చ్ పాస్టర్ అబ్రహంకి దళిత జేఏసీ చైర్మన్ పెరికె వర ప్రసాదరావు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా భారతదేశంలో మత స్వేచ్ఛ హక్కు ఉందని ప్రాథమిక హక్కులు ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోమని క్రిస్టియన్స్ పై దాడులు అరికట్టాలని మత బోధకులు పై దాడులు అరికట్టాలని క్రిస్టియన్ మైనార్టీ ప్రాపర్టీస్ ప్రభుత్వం కాపాడాలని అన్ని మతాల వారిని సమానంగా చూడాలని భారత రాజ్యాంగంలో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతాత్వాలు ఉన్నాయని తెలిపారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని దళిత క్రిస్టియన్స్ రిజర్వేషన్స్ లేక ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా పేదలైన నిరుపేదలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బీర పోగు యోహాను క్రీస్తు సువార్త సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మరియమ్మ పాస్టర్ అబ్రహం పాల్గొన్నారు.